


మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




బుధవారం 02 సెప్టెంబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3

# సమాజ సేవలో కేసి గుప్తా సేవలు మరువలేనివి

భానుపురి/సూర్యాపేట టౌన్

సమాజ సేవలో కల్వకుంట్ల చంద్రసేన గుప్త సేవలు మరువలేనివని శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం తెలిపారు. మంగళ వారం కే సి గుప్త జన్మదినమును పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ లో ఏర్పాటుచేసిన కేసి గుప్త విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారు చేసిన సేవలను స్మరించుకుంటూ మాట్లాడారు. కే సి గుప్తా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని జైలు పాలయ్యాడని తెలిపారు. అట్టడుగు వర్గాల లో ఉన్న పేదలకు సేవలు అందించాలనే సంకల్పంతో ఆర్యవైశ్యుల కులదైవము శ్రీ వాసవి మాత పేరుతో శ్రీ వాసవి క్లబ్ స్థాపించి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. నేడు ప్రపంచవ్యాప్తంగా శ్రీ వాసవి ఇంటర్నేషనల్ ద్వారా కొన్ని కోట్ల మంది సభ్యులుగా ఉండి సమాజ సేవ చేస్తున్నారని కొనియాడారు. కే సి గుప్తను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమవంతుగా సమాజ సేవలో భాగస్వామ్యం కావాలన్నారు. వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి గత తొమ్మిది సంవత్సరముల క్రితం శ్రీ వాసవి సేవా సమితిని స్థాపించి ఉమ్మడి తెలుగు రాష్ట్రాల తో పాటు దేశవ్యాప్తంగా శ్రీ వాసవి సేవాసమితి నీ విస్తరింపజేసి ఎన్నో సేవలు అందిసు _న్నారని కొనియాడారు. సూర్యాపేట జిల్లా లో ఇటీవల శ్రీ వాసవి సేవా సమితిని ప్రారంభించగా సుమారుగా 200 మంది సభ్యులు గా చేరి సమాజ సేవలో పాలు పంచుకుంటున్నారని తెలి పారు. ఆధ్యాత్మిక సామాజిక సేవల లో ఆర్యవైశ్యుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్, తప్పీ గాంధీ, చల్లా సత్యనారాయణ, బుద్ధ శ్రీనివాస్ గుప్తా, సోమ శ్రీశైలం, చందా రాజశేఖర్, గుడిపాటి రమేష్, గుండా వెంకన్న, తల్లాడ కృష్ణమూర్తి, చింతా వెంకన్న,కందిబండ సూరయ్య, కొత్త వెంకటేశ్వర్లు, నమిలిపురి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



## పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా కె సి గుప్తా 107 వ జయంతి వేడుకలు

భానుపురి /సూర్యాపేట టౌన్

స్వాతంత్ర సమరయోధుడు, వాసవి క్లబ్ వ్యవస్థాపకులు, కల్వకుంట్ల చంద్రసేన్ గుప్త 107 వ జయంతి సందర్భంగా సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో సూర్యాపేట పట్టణంలోని కెసిగుప్తా చౌరస్తాలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్ష్యాది పాల్గొని కేసి గుప్త విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసి గుప్త స్వతంత్ర పోరాటంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని, అలాగే వాసవి క్లబ్ 9 మందితో స్థాపించి లక్ష మందితో వాసవి క్లబ్ నడుస్తు ందని వారు అన్నారు. వారు స్థాపించిన వాసవి క్లబ్ నేడు వందలాది మందిచిరు వ్యాపారులకు ఆర్థిక సహాయం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బిక్కుమల్ల కృష్ణ , ఆర్యవైశ్య నాయకులు సింగరికొండ రవీందర్, కర్నాటి కిషన్ , తోట శ్యామ్ ప్రసాద్ , చల్లా లక్ష్మీకాంత్, చల్లా లక్ష్మయ్య,కల కోట లక్ష్మయ్య, మీలా వంశి, పోతుగంటి వెంకటేశ్వర్లు, బ్రాహ్మణపల్లి మురళీధర్ , ఈగ దయాకర్ గుప్తా, తప్పి గాంధి, రాచకొండ శ్రీనివాస్, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి రమేష్, మిట్టపల్లి రమేష్, సుమన్ వెంకన్న, పబ్బతి వేణు మాధవ్, సోమ వెంకటేశ్వర్లు, సోమ ప్రవీణ్, శ్రీరంగం రాము, చల్లా సత్యనారాయణ, మంచాల శ్రీనివాస్ గుప్తా, వంగవీటి రమేష్, నూనె యుగంధర్, నవిలిపుపురి నరేందర్, వుప్పలంచు కృష్ణ, చిత్తలూరి శ్రీధర్, ఇమ్మడి శ్రీనివాస్, ఓరుగంటి లావణ్య, ఓరుగంటి లక్ష్మి , కక్కిరేణి అనిత తదితరులు పాల్గొన్నారు.



## హామిల అమలులో రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యం




భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిందని, వందరోజుల్లో అమలు చేస్తామని చెప్పి హామీలను వెయ్యి రోజులు అయిన ప్పటికీ అమలు చేయలేదని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిద్రలో కూడ కెసిఆర్ పేరు కల వరిస్తున్నాడని, కెసిఆర్ పేరు పలకకుండా ఆయన ఉండడం లేదని అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పిన ఆరు గ్యారంటిలు, 420 హామీలు అమలు చేయనందు కు నిరసనగా సెప్టెంబర్ రెండో తారీఖునుండి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఆగస్టు మూడవ తేదీన మిర్యాలగూడలో జరిగే రైతు మహాదర్న కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు అవుతారని ఆయన చెప్పారు. ఆంద్ర ప్రభుత్వం జలదోపిడికి పాల్పడుతున్నా రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని , నల్గొండ పాలమూరు జిల్లాలకు తీరని అన్యాయం చేస్తున్నారని అన్నారు. పోతిరెడ్డిపాడు ద్వారా ఆంధ్రకు నీళ్లు తరలిస్తుంటే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. వలిగొండప్రాజెక్టు నిర్మాణంపై రేవంత్ రెడ్డి అభ్యంతరం చెప్పడం లేదని , దీనివలన నల్గొండ పాలమూరు జిల్లాలై తీవ్రమైన ప్రభావం చూపుతుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ , పార్టీ నాయకులు ఉప్పల ఆనంద్, గుర్రం సత్యనారాయణరెడ్డి, జీడి బిక్షం, నెమ్మాది బిక్షం పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం



-పేదల వైద్య సేవలకు ఉచిత అంబులెన్స్
అందించడం గొప్ప కార్యక్రమం

భానుపురి /సూర్యాపేట టౌన్

పేదలు, నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న జోనా ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాష్ దంపతుల కుమారుడు గండూరి జోనా 6వ వర్ధంతి సందర్భంగా అంబులెన్స్ రెండు ఫ్రీజర్ బాక్స్ లు అక్షర ఫౌండేషన్ వాళ్లకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జోనా వర్ధంతిని పురస్కరించుకుని పేదల కోసం రూ.26 లక్షల వ్యయంతో ఉచిత అంబులెన్స్‌ను, రూ.1.80 లక్షల వ్యయంతో రెండు ఫ్రీజర్ బాక్సులను అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్ర ‌మమన్నారు. అత్యవసర సమయాల్లో పేదలకు ఉచిత అంబులెన్స్ సేవలు ఎంతో ఉపయో గపడతాయని తెలిపారు. అలాగే పేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. సుమారు 330 మంది పేదలకు ఒక్కొక్కరికి 10 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. సేవాభావంతో చేపట్టే ఇలాంటి కార్యక్రమాలు మరింతగా కొనసా గాలని, సమాజంలోని పేదలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం ఉచిత అంబులెన్స్, రెండు ఫ్రీజర్ బాక్సులను అక్షర ఫౌండేషన్ ప్రతినిధులకు అందజేశారు.

# రాహుల్‌గాంధీపై పెట్టిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే తొలగించాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై దురుద్దేశపూర్వకంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించే విధంగా వ్యాఖ్యలు చేసిన ఘటనపై రాహుల్ గాంధీ ఉత్తరాఖండ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారని తెలిపారు. దళిత నేతగా, పలుమార్లు పార్లమెంట్ సభ్యుడిగా పనిచేసిన ఖర్గేను అవమానించడాన్ని ప్రశ్నించినందుకు రాహుల్‌గాంధీపై బీజేపీ పాలిత రాష్ట్రంలో అక్రమంగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం అమానుష మన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే గొంతుకలను అణచివేసే విధంగా బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఎన్నికల్లో ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. రాహుల్‌గాంధీపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ తొలగించకపోతే సూర్యాపేట జిల్లా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చకీలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ మోసాల బారిన పడ్డ బాధితులకు అండగా పోలీస్

**-సైబర్ వారియర్ సిబ్బంది ఒకరోజు శిక్షణ, జిల్లా ఎస్పీ ప్రత్యేక సమీక్ష**

**-బాధితులకు తక్షణ సహాయం అందించి, పోగొట్టుకున్న డబ్బు రికవరీ చేయడమే లక్ష్యం**

భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

జిల్లా లోని పోలీస్ స్టేషన్ ల నందు పని చేస్తున్న పోలీస్ సైబర్ వారియర్ సిబ్బందికి జిల్లా ఎస్పీ నరసింహ సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు ప్రత్యేక శిక్షణా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు తక్షణ న్యాయం అందించడంపై సైబర్ వారియర్స్ కు సలహాలు, ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో సైబర్ మోసాలు నియంత్రణ, రిఫండ్ చేయడంలో జిల్లా పోలీసు కార్యాలయం నుండి జిల్లా సైబర్ సెక్యూరిటీ వింగ్ పని చేస్తుంది అన్నారు. సైబర్ మోసాలకు గురైన బాధితులకు పోలీసులు తక్షణ సహాయం అందించి, వారికి పోలీస్ అండగా ఉంటుందని, పోగొట్టుకున్న డబ్బును త్వరగా రికవరీ చేసి బాధితులకు అందేలా సైబర్ వారియర్స్ వేగంగా కృషి చేస్తున్నారు అని తెలిపినారు. సైబర్ వారియర్ పోలీసు సిబ్బంది బాధితుల పిర్యాదుల పై స్పందించి కేసులు నమోదు చేయడం, నిందితుల, బాధితుల అకౌంట్స్ ను రికార్డు చేయడం, లింక్ లు నమోదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారులు, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేసి త్వరగా ఉత్తర్వులు వచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఆన్లైన్ పెట్టుబడులు అంతా ట్రాష్ అని ప్రజలుంగ్రహించాలి, ఆన్లైన్ పెట్టుబడులకు ఎలాంటి రక్షణ ఉండదు. తక్కువ పెట్టుబడితో తక్కువ సమయంలో ఎక్కువ లాభం వస్తుందనేది పూర్తిగా అవాస్తవం అన్నారు, అలాంటి వెబ్‌సైట్లు, యాప్‌లు అన్నీ నకిలీవి (ట్రాష్) అని ప్రజలు గ్రహించాలి అని కోరారు. ప్రజలు ఎవరూ కూడా ఆన్లైన్ పెట్టుబడి గేమ్స్ ఆడవద్దు. అత్యాశకు పోయి రక్షణ లేని ఆన్లైన్ మార్గాలలో పెట్టుబడులు పెట్టకూడదు అని సూచించారు. ఇలాంటి మార్గాల్లో సైబర్ మోసగాళ్ళు ప్రజల డబ్బును దొంగిస్తున్నారు అన్నారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను, వారి చుట్టుప్రక్కల వారిని అప్రమత్తం చేయడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ఇందుకోసం పోలీస్ సైబర్ వారియర్స్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలను చైతన్యపరచాలని, ప్రజలకు అత్యాశ, భయం, లోపాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అత్యాశకు పోయి అనుమానాస్పదంగా ఆన్లైన్ వ్యాపారాలు నిర్వహించి, సైబర్ మోసగాళ్ల ద్వారా డబ్బులు పొందిన వారిపై 'ఆపరేషన్ క్రాక్‌డౌన్' ద్వారా కేసులు నమోదు చేశాము. ఇలాంటి అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారు జాగ్రత్తగా ఉండాలి. డిజిటల్ అరెస్ట్ అనేది ఉండదు అని ప్రజలు గ్రహించాలి. అత్యాశ కు పోయి వ్యక్తిగత వివరాలు అపరిచితులు ఇవ్వొద్దు, ఓటిపి, పిన్ వివరాలు తెలపవద్దు. ఈ కార్యక్రమం నందు అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, డిసిఆర్బీ డిఎస్పీ రవి, సైబర్ సెక్యూరిటీ డిఎస్పీ..., సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సైబర్ వారియర్ సిబ్బంది ఉన్నారు.




# రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేయాలి

భానుపురి /సూర్యాపేట టౌన్



రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని జేఏసీ వైస్ చైర్మన్ బి పాండు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ కార్యాలయం వద్ద వారు మాట్లాడారు. గత ప్రభుత్వం సెప్టెంబర్ 1, 2004న పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను అమలు చేయడం ద్వారా రాష్ట్రంలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్ సామాజిక భద్రతను ప్రశ్నార్థకంగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ అమలై 22 సంవత్సరాలు పూర్తయిన కూడా ఓపీఎస్ పునరుద్ధరించక పోవడంతో జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు, నల్ల రిబ్బన్లు ధరించి విధులకు హాజరై, మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించామని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించిన 'సీపీఎస్ రద్దు -- పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ' హామీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన నవంబర్ 17వ తేదీని 'మేనిఫెస్టో డే'గా పాటిస్తూ, ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ పునరుద్ధరణ కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఉద్యోగి, భాగస్వామి కావాలని వారు కోరారు. కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ భూపతి వెంకటయ్య, జేఏసీ పబ్లిసిటీ సెక్రటరీ నందిపాటి రవి, టిఎన్జీవో అర్బన్ ప్రెసిడెంట్ అల్లి సతీష్, డైస విద్యా సుమన్, రవి కిరణ్ భాస్కర్ శ్రీను రవి కిషన్ రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# భూ రీసర్వే పనులను పరిశీలిన

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

భానుపురి/యాదాద్రి భువనగిరి:



యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం అబ్దుల్లాపూర్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న భూ రీసర్వే పనులను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీసర్వే పనుల పురోగతి, సర్వే నిర్వహణ విధానం, భూ సరిహద్దుల నిర్ధారణ తదితర అంశాలను పరిశీలించారు. రీసర్వే పనులను నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా, ఖచ్చిత త్వంతో, వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ యజమానులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రీసర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో తలెత్తే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి సుజాత, మండల సర్వేయర్లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# దాడులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా?

**-బీజేపీ నేతలపై దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం**

**-బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గుణగంటి పృథ్వి**

భానుపురి/సూర్యాపేట

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి రాజకీయ పార్టీకి ఉందని, అయితే నిరసన తెలిపినందుకు ప్రత్యర్థి పార్టీ నాయకులు, కార్యకర్తల ఇళ్లపై దాడులు చేయడం, పార్టీ కార్యాలయాలపై దౌర్జన్యానికి పాల్పడటం కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి తగదని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గుణగంటి పృథ్వి అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం ఎదుట బీజేపీ నేతలు నిరసన వ్యక్తం చేసినందుకు, బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు దాడికి పాల్పడటం అత్యంత హేయమైన, పిరికిపంద చర్య అని విమర్శించారు. దాడి సమయంలో నాగం వర్షిత్‌రెడ్డి కుటుంబ సభ్యులను దూషించడంతో పాటు, ఆయన తల్లిదండ్రులు, మేనమామపై దాడి చేసి, ఇంట్లోని వస్తువులను ధ్వంసం చేశారని ఆరోపించారు. అదేవిధంగా బీజేపీ కార్యాలయంపైకి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు వచ్చి దౌర్జన్య ంగా వ్యవహ రించడం, గుడ్లు విసరడం వంటి ఘట నలను తీవ్రంగా ఖండిస్తు న్నామని తెలిపారు. ప్రజాస్వా మ్యంలో ఒక పార్టీకి మరో పార్టీపై విమర్శలు చేసే, నిరసన తెలిపే హక్కు ఉంటుందని, అంతేగానీ ప్రత్య ర్థులపై భౌతిక దాడులకు పాల్పడటం కొత్త రాజకీయ సంస్కృతికి దారితీస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తోందని విమర్శి ంచారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రజలకు పాలన అందించాల్సిన బాధ్యత కలిగిన వ్యక్తి అని, గుండాలను ప్రోత్సహించి ప్రత్యర్థులపై దాడులు చేయి ంచడం సరికాదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే ప్రజలు తగిన సమయంలో కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. బీజేపీ కార్యక ర్తలు భయభ్రాంతులకు గురై వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని,



దేశ భవిష్యత్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసంపార్టీ కార్యకర్తలు నిరంతరం పోరాడుతారని గుణగంటి పృథ్వి అన్నారు. బీజేపీ కార్యాలయాలు, నాయకులు, కార్యకర్తలపై దాడులను సహించేది లేదని స్పష్టం చేశారు.నల్లగొండలో జరిగిన ఘటన లకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్ర మాలు చేపడుతున్నామని, అందులో భాగంగానే సూర్యాపేటలో ఈ కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి, బీజేపీ కార్యక ర్తలకు మ ధ్య జరిగిన ఘర్షణల్లో దౌర్జన్యానికి పాల్పడిన వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమా ండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుక్మారావు, మన్మధ రెడ్డి, పాండురంగ చారి, దాసరి వెంకన్న, కోడి లింగ య్య, బాలాజీ తన్నీరు వాసుదేవ్, పరశురాం, రవివ ర్మ, బోర రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచాలి







భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు పెంచాలి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగు దలకు ఉపాధ్యాయులు, అధికారులు సమన్వ యంతో ముమ్మరంగా కృషి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ పిలుపు నిచ్చారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ అధ్యక్షతన విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం, డిజిట ల్ విద్యా విధానం, పాఠశాలల పర్యవేక్షణ వంటి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు.

**-వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ..**

పాఠశాలల్లో విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను మెరుగుపరచడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించాల న్నారు. ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ, లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్ బేస్‌లైన్ ఫలితాలను పాఠశాలల వారీగా సమీక్షించి, రాబోయే మిడ్‌లైన్ పరీక్షల్లో ప్రతి విద్యార్థి కనీసం 70 శాతం అభ్యాసన సామర్థ్యాలను సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశి ంచారు. లెర్నింగ్ అవుట్ కమ్స్ సాధించని విద్యార్థులు సున్నా శాతం ఉండేలా కృషి చేయాలని స్పష్టం చేశారు.

**-యాప్‌లో పర్యవేక్షణ వివరాల నమోదు**

మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాఠశాలల తనిఖీకి వెళ్లినప్పుడు తప్పనిసరిగా 'అకాడమిక్ గైడెన్స్ రిజిస్టర్'లో తమ పరిశీలనలను, సూచనలను నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వివరాలను వెంటనే 'తెలం గాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్'లో అప్‌లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ప్రతి మండలంలో అతి తక్కువ ఫలితాలు చూపుతున్న 10 పాఠశాలల వివరాలను తన దృష్టికి తీసుకువస్తే, వాటిని తానే స్వయంగా సందర్శించి పర్యవేక్షిస్తానని కలెక్టర్ తెలిపారు. అదే సమయంలో, ఉత్తమ బోధనా పద్ధతులను పాటిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్న ప్రతి మండలం నుంచి 10 మంది ప్రతిభావంతులైన ఉపాధ్యాయులను గుర్తించి, వారిని జిల్లా స్థాయిలో సముచితంగా సన్మా నిస్తామని ప్రకటించారు.

**-90 శాతం ఫేషియల్ అటెండెన్స్ సాధించాలి**

పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల ఫేషియల్ రికగ్నిషన్ హాజరు శాతం 90 శాతానికి తగ్గకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాల స్థాయిలో ఎదురయ్యే ఏవైనా సమస్యలను నేరుగా collectorSuryapet@gmail.com ఈమెయిల్ ఐడీకి పంపవచ్చని, వాటిని త్వరితగతిన పరిష్కరి ంచేందుకు కలెక్టరేట్‌లో ఒక ప్రత్యేక సెల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ లెర్నింగ్.. 15 రోజుల్లో హరిత వనం డిజిటల్ అక్షరాస్యతను ప్రోత్సహించడంలో భాగంగా ప్రతి విద్యార్థి ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా, మరియు డిజిటల్ లెర్నింగ్ ఏ-బుక్ వంటి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో 100 శాతం నమోదయ్యేలా చూడాలని, దీని ద్వారా విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలు పెరుగు తాయని పేర్కొన్నారు. మరోవైపు, "స్వచ్ఛ ఏవం హరిత విద్యాలయ" కార్యక్రమంలో భాగంగా రానున్న 15 రోజుల్లో ప్రతి పాఠశాల ఆవరణలో ఉసిరి, కరివేపాకు, మునగ, మారేడు వంటి పోషక విలువలు, ఔషధ గుణాలున్న మొక్కలను నాటాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అనంతరం పోస్టర్ ఆవిష్కరించారు. ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు ఈ నెల 15 వరకు అవకాశం

**-డిస్ట్రాయిర్ల వినియోగంపై కలెక్టర్ దిశా నిర్దేశం**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్, గ్రాడ్యుయేషన్ పూర్తి చేయాలనుకునే అభ్యర్థులకు ప్రవేశాల గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. వివిధ కారణాల వల్ల క్రమబద్ధమైన చదువుకు దూరమైన విద్యార్థులు, ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగిం చుకోవాలని సూచించారు.

**-వసతి గృహాల్లో 44 ఇన్‌సినరేటర్లు**

జిల్లాలోని 44 కేజీబీవీ పాఠశాలలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు మరియు ప్రభుత్వ హాస్టళ్లలో ఎంబీఎల్ నిధుల ద్వారా మంజూరైన 'ఇన్‌సినరేటర్ల'ను జాగ్ర త్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికా రులను ఆదేశించారు. బాలికల పరిశుభ్రత, ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని శానిటరీ నైప్‌కిన్లు పర్యావరణానికి భంగం కలగకుండా అక్కడికక్కడే సురక్షితంగా డిస్పోజ్ అయ్యేలా చూసేందుకు ఈ యంత్రా లను



ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ పూర్తిచేసి, వాటిని వినియో గంలోకి తీసుకురావాలని మార్గద ర్శకాలు జారీ చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశా ఖాధికారి అశోక్, వివిధ విభాగాల సెక్టోరల్ అధికారులు, డిఆర్డిఏ అధికారి సన్యాసయ్య, ట్రైనీ కలెక్టర్లు రవితేజ, అనుష, ఎఫ్ఎల్ఎన్ రాష్ట్ర కోఆర్డినేటర్ అభిషేక్ శ్రావణ్ కుమార్ హరికృష్ణ పూలన్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుతో నిరుపేదల సొంతింటి కల సాకారం

-ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల కుటుంబల్లో ఆనందం...

భానుపురి/చివ్వెంల

అర్హులైన నిరుపేదల సొంత ఇంటి కలను నిజం చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. చివ్వెంల మండలంలోని ఉండ్రుగొండ గ్రామంలో మూడవ వార్డు సభ్యులు మెడబోయిన విజయ నాగరాజు లకు ఇందిరమ్మ ఇల్లును వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సూర్యాపేట నియోజకవర్గంలో మొదటి విడుతలో ప్రియతమ నేత దివంగత రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి 3500 ఇండ్లు మంజూరు చేయించగా 70శాతం పూర్తి అయ్యాయని, రెండో విడతలో మరో 2000 ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సులు అమలు చేయడంతో పాటు సన్న వడ్లు పండించిన రైతులకు కింటాకు 500 రూపాయలు బోనస్ అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల భాగంగా మహిళలకు బస్సులను కొనుగోలు చేయించి వారిని యజమానులుగా చేయడం జరిగిందని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలంతా ఆదరించి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో ఉండ్రుగొండ గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ, ఉపసర్పంచ్ పల్లెటి వీరమ్మ వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ మేడబోయిన పుల్లయ్య, వార్డు సభ్యులు దాసరి లింగయ్య, పల్లెటి జనార్దన్, ఇంచార్జ్ పల్లెటి వీరబ్రహ్మం,గ్రామశాఖ అధ్యక్షులు మామిడి యల్లయ్య, గ్రామాకో శాధికారి చింతల మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండు రామ్మూర్తి, నాయ కులు మెడబోయిన రామయ్య , గుండు యాదగిరి ,పల్లెటి సతీష్, గుడిసె శివరామ రాజు, గుండు నాగరాజు, దాసరి పవన్, మేడబోయిన తరుణ్, మేడబోయిన సందీప్, మేడబోయిన సాయి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కుందమల్ల శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్, రాపర్తి నాగరాజు, వెన్న ఉపేందర్, షేక్ రహీం, కోడి కిరణ్, నర్సింగ్ కిరణ్, పిల్లల నాగరాజు, షేక్ గౌస్ పాషా, నూకల మనోజ్, రావుల రమేష్, బూర సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## టేకుమట్లలో తాగునీటి కోసం తల్లడిల్లుతున్న ప్రజలు



భానుపురి/ టేకుమట్ల

సూర్యాపేట మండలం టేకుమట్ల గ్రామంలోని 11వ వార్డులో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చింది. కనీస అవసరాలకు కూడా నీరు అందకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే నీటి సరఫరా జరుగుతుండగా, వచ్చిన నీటిని కూడా పూర్తిస్థాయిలో అందించకుండానే సరఫరా నిలిపివేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి కోసం రోజూ ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడంతో వార్డు ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది. ముఖ్యంగా ఇంట్లో చిన్నపిల్లలు, వృద్ధులు ఉండే కుటుంబాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని స్థానికులు చెబుతున్నారు. తాగేందుకు, వంట చేసేందుకు, స్నానం, ఇతర కనీస అవసరాలకు సరిపడా నీరు లేక కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోతున్నారు.

**-నీటి కోసం ఎదురుచూపులేనా?**

ఒకవైపు మండుతున్న ఎండలు, మరోవైపు సక్రమంగా తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని, కొందరు ప్రైవేటుగా నీటిని కొనుగోలు చేయాల్సి వస్తోందని స్థానికులు చెబుతున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది అదనపు ఆర్థిక భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-అధికారులు స్పందించాలి**

ప్రజలకు కనీస అవసరమైన తాగునీటిని సక్రమంగా అందించడం అధికారుల బాధ్యత అని 11వ వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. నాలుగైదు రోజులకు ఒకసారి కాకుండా ప్రతిరోజూ లేదా నిర్ణీత షెడ్యూల్ ప్రకారం తగినంత నీటిని సరఫరా చేయాలని కోరుతున్నారు. నీటి సరఫరాలో నెలకొన్న సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, ప్రస్తుతం నెలకొన్న అత్యవసర పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నారు. “చిన్నపిల్లలు, వృద్ధులకు నీరు లేక అవస్థలు పడుతున్నాం. కనీస అవసరాలకు కూడా నీరు అందడం లేదు. అధికారులు ఇకనైనా స్పందించి మా సమస్యను వెంటనే పరిష్కరించాలి” అని 11వ వార్డు ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యపై దుర్గం మంగమ్మ, దార పుష్ప, కత్తుల యల్లమ్మ, బొడ్డు అండాలు, వల్కి స్రవంతి, దుర్గం రమణ, దార శిరీష, బట్టు అనూష, సురారపు జ్యోతి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

-టిజిఇ జెఏసి ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీజీఇ జెఏసి జిల్లా అధ్యక్షుడు దున్న శ్యామ్, జనరల్ సెక్రటరీ భూపాల్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.టిజిఇ జెఏసి రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ , రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపు మేరకు సూర్యాపేట జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల పింఛన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పెన్షన్ విధానం ను రద్దు చేసి, పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలనే డిమాండ్‌తో టిజిఇ జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ కార్యాలయం ముందు “పెన్షన్ విద్రోహ దినం” కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల నుండి పెన్షన్ కోసం జీవితాంతం సేవలు అందించిన అనంతరం వారి భవిష్యత్‌ను మార్కెట్ ఆధారిత పెన్షన్ విధానాలకు వదిలేయడం సమంజసం కాదని అన్నారు. ఉద్యోగులకు నిర్ధిష్టమైన, భద్రమైన పెన్షన్ అందించే పాత పెన్షన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉద్యోగులకు పదవీ విరమణ అనంతరం సామాజిక, ఆర్థిక భద్రత కల్పించేందుకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధ్ రించడం అత్యవసరమని ఉద్యోగ సంఘాల నాయ కులు పేర్కొన్నారు. నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగుల పదవీ విరమణ అనంతర ఆర్థిక భద్రతపై అనిశ్చితి నెలకొంటుందని, సిపిఎస్ ను పూర్తిగా రద్దు చేసి, సెప్టెంబర్ 1,2024 తర్వాత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా నియమింపబడి వారందరికీ పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించాలి అని నాయకులు కోరారు. ఉద్యోగుల న్యాయమైన పెన్షన్ హక్కు సాధించే వరకు ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఇ జెఏసి నాయకులు మట్టపల్లి రాధాకృష్ణ, ఎస్.రవికుమార్, నాయిని ఆకాష్ వర్మ, కోడిరెక్క నాగేందర్, పి. కరుణాకర్ రెడ్డి, తెలంగాణ ఆల్ పెన్షనర్స్ రిటైర్డ్ పర్సన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నె యాదగిరి, మాడిపడగ సైదులు, డాక్టర్ బట్టు గోపి, దర్శనం మల్లేష్, వేంకటరామ రెడ్డి, లక్ష్మయ్య, శ్యామ్ ప్రసాద్, అల్లి సతీష్, భూపతి వెంకటయ్య, నాందీపాటి రవి, కోడి మురళి, బాదే లింగయ్య, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బుల్లెట్ ట్రైన్ కొరకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష

భానుపురి /సూర్యాపేట టౌన్

సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ కారిడార్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద19వ రోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకత్వం రిలే నిరాహార దీక్షలో కూర్చోగా వారికి మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సూర్యాపేట పట్టణ వ్యాపారస్తులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, వివిధ పార్టీల నాయకులు చల్ల మల్ల నరసింహ, పేర్ల నాగయ్య, సలిగంటి వీరేంద్ర, పిండిగా నాగమణి, వల్లపు దాసు సాయికుమార్, వీరబోయిన రవి, షేక్ జహంగీర్, భయ్యా మల్లికార్జున్ యాదవ్, వజ్జా వీరయ్య యాదవ్, నారా బోయిన వెంకట్ యాదవ్, తన్నీరు వాసు, మేకన బోయిన శేఖర్, శివ కృష్ణ, దాసరి రాములు పూల మాలలు వేసి దీక్షలను ప్రారంభించడం జరిగింది. ఈ దీక్షలో.... తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షా ప్రధాన కార్యదర్శిలు ములకలపల్లి రాములు, మట్టిపెల్లి సైదులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ పులుసు సత్యం, జంపాల స్వరాజ్యం, పోసనబోయిన హుస్సేన్, మిట్టపల్లి లక్ష్మి,సోమ పంగు జానయ్య, సిరికొండ శ్రీను, కడెం కుమార్, ఆరే రామకృష్ణారెడ్డి, అంజపల్లి లక్ష్మయ్య, అమర గాని కనకయ్య, చిన్న బోయిన వీరయ్య, బత్తుల రవి, పులసరి వెంకట ముత్యం, బోనగిరి లింగయ్య, ఇరుగు రమేష్, సత్యం, కొల్లూరి బాబు తదితరులు దీక్షలో కూర్చున్నారు.



# రాహుల్ గాంధీపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలి

-నీలం పద్మ వెంకటస్వామి

భానుపురి/యాదాద్రి భువనగిరి :

రాజ్యాంగ విలువలను తీవ్రంగా అవమానించిన వారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా బిజెపి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పనిచేస్తున్న ఉత్తరాఖండ్ పోలీసులు హల్దానీ సిటీ కోత్వాలి పోలీస్ స్టేషన్లో రాహుల్ గాంధీ పై పెట్టిన కేసు ఒకింత దిగ్భ్రాంతికరంగా ఉందని ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ ఖండించారు. రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క ఆదేశాల మేరకు మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా వినాయక చౌరస్తా అంబేద్కర్ దగ్గర జిల్లా మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ నిర్వహించారు. ఏఐసీసీ మాజీ అధ్యక్షులు ఎంపీ రాహుల్ గాంధీ పైన పెట్టిన అక్రమ కేసును వెంటనే తొలగించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కుల ఆధారిత వివక్షక. దళితులపై జరుగుతున్న అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మాట్లాడే ధైర్యం చేసిన వారిని అణచివేయడానికి బిజెపి ప్రభుత్వం చూస్తు ందని ఆమె అన్నారు.ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హల్దానీ ర్యాలీ వేదిక వద్ద బిజెపి ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు జరిపిన అత్యంత హేయమైన కులతత్వ శుద్ధికరణ ఆచారం కు ప్రత్యక్ష కొనసాగి ంపుగా లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఒక పత్రిక సమావేశంలో ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మరియు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితులపై కులవివక్ష, అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మాట్లాడే వారిని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు. ఉత్తరా ఖండ్లో గంగా జలంతోశుద్ధి చేసిన బిజెపి కార్యక ర్తలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలను తీసుకోవాలని, మహిళా కాంగ్రెస్ డిమాండ్ తీవ్రంగా వ్యతిరేక ిస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి వాణి. స్టేట్ సెక్రటరీ పావని కవిత, బ్లాక్ అధ్యక్షురాలు సుధారాణి, సరూప రాణి, సంగీత మండల అధ్యక్షులు, రజిత. కె లత,మమత దీప, ఝాన్సీ రేణుకా, భువనగిరి పట్టణ అధ్యక్షురాలు కవిత, పిసిసి డెలికేట్ తంగెనపల్లి రవి సేవాదళ్ పిట్టల బాలరాజు,రవి, కాలే నరసింహ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

